

2లో

19వ వార్డులో ప్రచారం నిర్వహించిన మాగుంట దామచర్ల కుటుంబ సభ్యులు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 04 శనివారం సంపుటి : 28 సంచిక : 106

# కూటమి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు

## - విజయభేరీ సభలో జనసేనాని పవన్ కళ్యాణ్



అగ్ని న్యూస్, గిద్దలూరు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుంది అని, దీనిని ఎవరూ అడ్డుకోలేరు అని జనసేన రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. శుక్రవారం గిద్దలూరు లో నిర్వహించిన భారీ బహిరంగ సభ లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి, గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. గిద్దలూరు ప్రాంతం అభివృద్ధి పై ఎంపీ గా గెలిచిన తర్వాత మాగుంట శ్రీనివాసులు రెడ్డి దృష్టి సారించాలని సూచించారు. పవన్ కళ్యాణ్ సభకు వేలాదిమంది కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు.కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, మాగుంట రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాను గుర్తు పై ఓటు వేసి గెలిపించండి

### - ప్రచారం నిర్వహించిన కెపి కల్పనా రెడ్డి



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరులోని వెలుపల్లి పంచాయతీ వెంగళరెడ్డిపల్లి గ్రామం లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి సతీమణి కల్పనారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గిద్దలూరులోని వెలుపల్లి పంచాయతీ

2లో

### పూల సుబ్బయ్య కాలనీ లో

## ఎన్నికల ప్రచారం చేపట్టిన అన్నా అనూష



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీ 12 బ్లాక్ లో ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష పాల్గొన్నారు. పార్టీ నాయకుల తో కలిసి ఆమె ఇంటింటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే గా తన మామయ్య అన్నా రాంబాబు ను,ఎంపీ గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలోపట్టణ వైఎస్ఆర్ సిపి

2లో

# 19వ వార్డులో ప్రచారం నిర్వహించిన మాగుంట దామచర్ల కుటుంబ సభ్యులు

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్, ఒంగోలు: పట్టణం లోని 19 వ డివిజన్ లో తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరదలు శశికళ , సురేఖ, చెల్లెలు సంధ్య, మేనకోడలు కీర్తి రెడ్డి, ఒంగోలు శాసనసభ అభ్యర్థి దామచర్ల జనార్దన్ సతీమణి నాగ సత్య లత , కుమార్తె శ్రీ అనిషా లక్ష్మి , అక్క మాధవి, మరదలు డా. హిమబిందు, అత్త కుమారి, నాయకులు ఆత్మకూరి బ్రహ్మయ్య, శ్రీహరి, సాయి రామ్,తెలుగు దేశం, జనసేన, బీజేపీ డివిజన్ నాయకులు, అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఈనెల 13 న జరిగే ఎన్నికల్లో మీరంతాసైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఫ్యాను గుర్తు పై ఓటు వేసి గెలిపించండి

## - ప్రచారం నిర్వహించిన కెపి కల్పనా రెడ్డి

**మొదటి పేజి తరువాయి**

పోల్ వెంగళరెడ్డిపల్లి,వెలుపల్లి గ్రామాలులో కల్పనా రెడ్డి ఇంటింటికి తిరిగి వైసీపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న నాగార్జున రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మీదేవి, వెలుపల్లి పంచాయతీ సర్పంచ్ ఏరువ రాజశేఖర్ రెడ్డి , వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి భాస్కర్ రెడ్డి,వైస్ సర్పంచి షేక్ రజాక్, వైయస్ఆర్ సేవాదళ్ మెంబర్ దిలీప్ కుమార్ రెడ్డి,లింగారెడ్డి, యోగానంద రెడ్డి, వైసీపీ నాయకులు, జగనన్న యూత్, మహిళ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పూల సుబ్బయ్య కాలనీ లో ఎన్నికల ప్రచారం చేపట్టిన అన్నా అనూష

**మొదటి పేజి తరువాయి**

అధ్యక్షులు ఇస్మాయిల్ , పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ మొహమ్మద్ ఉస్మాన్, మున్సిపల్ చైర్మన్-2 చాతురాజుపల్లి అంజమ్మ శ్రీనివాస్, 12 బ్లాక్ కౌన్సిలర్ షెక్షావలి, ఈద్గా కమిటీ అధ్యక్షులు బిలాల్, 12వ వార్డు అధ్యక్షుడు దస్తగిరి, 13వ వార్డు అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, పి ఎం సి చైర్మన్ కరిముల్లా ,రాచకొండ శ్రీనివాసులు, ఎమ్ రామిరెడ్డి ,మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ అబ్దుల్ గఫూర్ , రాజీనామా చేసిన వాలంటీర్లు, బాబాజీ మల్లేశ్వరి, యాసీన్, ముత్తుజావలి, రమణ, కమల్ బాషా పాల్గొన్నారు.

# రంజిత్ కు నేస్తమా ఫౌండేషన్ ఆర్థిక చేయూత





అగ్ని న్యూస్, మార్కాపురం: నిరుపేద పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంలో భాగంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న మార్కాపురం పట్టణానికి చెందిన రంజిత్ కుమార్ కు శుక్రవారం నేస్తమా ఫౌండేషన్ వారు ఆర్థిక సహాయం అందించారు. వైద్య ఖర్చులు, కుటుంబ పోషణ తో ఆర్థికపరంగా ఇబ్బందిగా మారి సహాయం కోసం చూస్తున్న తరుణంలో తక్షణమే స్పందించి నేస్తమా ఫౌండేషన్ సభ్యులైనటువంటి పువ్వాడ నాగేశ్వరరావు, పెరుమాళ్ళ సురేష్, కాసులపార్థసారథి, బచ్చు రామ్ కుమార్, ఎస్ ఎం ఇస్మాయిల్, తరిగొప్పుల శ్రీనివాసరావు, బొంతల మధుబాబు, వీసా వాసు, దర్శి సురేష్ బాబు, బచ్చు ప్రభాకర్, కాకుమాను ఆంజనేయులు, అచ్యుత ఆంజనేయులు వీరందరూ కలిసి రంజిత్ వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు. ఒక కుటుంబంలోని కుటుంబ పెద్దకు ఏదైనా జబ్బు వస్తే ఆ కుటుంబం ఎలా విలవిలలాడిపోతుందో ఊహించుకొని చెయ్యి చెయ్యి కలిపి వారి కుటుంబానికి నేనున్నాను అంటూ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడి ఒక కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా ఫౌండేషన్ సభ్యులు కోరారు. మనిషికి కేవలం మనిషి మాత్రమే సహాయం చేయగలడని దేవుడు రాసిన విధిరాతను మార్చగలిగే శక్తి ఒక్క సహాయానికి మానవునికి మాత్రమే ఉందని తెలియజేస్తూ మనం చేసే సహాయంలో నుంచే దేవుడు పుడతాడు మనం రోజు దేవుని గుడిలో గుడిలో వేసే వందలు వేలు లక్షలు కోట్లు ఆపదలో ఉన్నవారికి అందించి పేదరికం అనేది లేకుండా చేయాలని తెలియజేస్తూ ఎవరైనా దాతలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయాలన్నచో 9603580633 నెంబర్ ని సంప్రదించాలని తెలిపారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో నేస్తమా ఫౌండేషన్ సభ్యులు, హొంగార్డు చెన్నుపల్లి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దారవీడు మండల వైసీపీకి భారీ షాక్

## - టీడీపీలోకి 60 వైసీపీ కుటుంబాలు చేరిక



అగ్ని న్యూస్,పెద్దారవీడు: పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామానికి చెందిన 60 వైసీపీ కుటుంబాలు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరారు.వారికి ఎరిక్షన్ బాబు పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో తగిన గౌరవం కల్పిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

## వైస్ చైర్మన్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ఎన్నికల ప్రచారం



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని 17, 18 వార్డులలో అట్టహాసంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 13 జరిగే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరోసారి కొలువు తీరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో 18 బ్లాక్ కౌన్సిలర్ షేక్ కరీముల్లా,17 వార్డ్ ప్రెసిడెంట్ షైక్ మస్తాన్ వలి,గుర్రం వెంకటేశ్వర్లు, 53 బూత్ షైక్ ఆరిఫ్ ఖాన్,52 బూత్ షైక్ యూసఫ్, షైక్ సల్మాన్, షైక్ కరీముల్లా, షైక్ రాససూల్, షైక్ మున్నర్, షైక్ హబ్బేబ్, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా అభ్యర్ధులను ఆశీర్వదించండి-గెలిపించండి

### - చాపలమడుగు ప్రచారం లో తాటిపర్తి భాగ్యసీమ చౌదరి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఈనెల 13 న జరిగే ఎన్నికల్లో మీరంతా ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైయస్సార్ కాంగ్రెసుపార్టీ అభ్యర్ధులను గెలిపించాలని,మీ ఆశీస్సులు అందించాలని యర్రగొండపాలెం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సతీమణి భాగ్యసీమ చౌదరి కోరారు. శుక్రవారం పుల్లల చెరువు మండలం లోనిచాపలమడుగు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. మీ అందరి చల్లని దీవెనలతో మళ్ళీ మనమే అధికారంలోకి రాబోతున్నాం. సంక్షేమ పథకాలు నేరుగా మన ఇంటికే అందుతాయని.. చేయగలిగినవి మాత్రమే మనం చెప్తామని ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అన్నారు. మళ్ళీముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తాటిపర్తి చంద్రశేఖర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉడుముల అరుణా శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలోనే రాష్ట్రంలో సంక్షేమం- అభివృద్ధి

### నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని అన్నా రాంబాబు మనవి



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించండని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శుక్రవారం కొనకనమిట్ల మండలంలోని కొనకనమిట్ల, పుట్లూరివారిపాలెం, నాగరాజుకుంట, వీరభద్రాపురం, మునగపాడు, బసవాపురం, ముమ్మాయపాలెం, బచ్చలకూరపాడు, మెట్టువారిపల్లె, బాలసాహెబ్ పల్లి గ్రామల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, జిల్లా పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి తో కలిసి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ఆయా గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి జగనన్న పాలనలో అందించిన మంచిని వివరించారు. అనంతరం ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న మీ అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. జగనన్న ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గం నుండి మార్కాపురం నియోజకవర్గంకు రావడం జరిగిందన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కుందూరుని గిద్దలూరు కు మార్చడం జరిగిందన్నారు. మార్కాపురం ప్రజలకు కూడా సేవ చేసుకునే అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. జగనన్న ప్రభుత్వంలోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరిగిందని, మరింతగా ముందుకు పోవాలంటే వైఎస్ జగన్ మోహన్రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎన్నికలకు మరో 10 రోజులు గడువున్న ప్రస్తుత తరుణంలో కలసికట్టుగా పని చేసి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని సంక్షేమం, అభివృద్ధిని సీఎం జగన్ మోహన్రెడ్డి చేసి చూపించారన్నారు ఎన్నికల హామీలను 98శాతం అమలుచేసి పేదల ఆర్థిక స్థితిగతులను మార్చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ ముఖ్య నాయకులు,వైసీపీ ప్రజా ప్రతినిధులు,వైసీపీ కుటుంబ సభ్యులు,కొనకనమిట్ల మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బేస్తవారిపేట లో కేపి ప్రచారానికి విశేష స్పందన

అగ్ని న్యూస్, కంభం: మండల కేంద్రము బేస్తవారపేట లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి ప్రచారం శుక్రవారం రాత్రి అట్టహాసంగా నిర్వహించారు. ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కేపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేయడం సీఎం జగన్ మోహన్ రెడ్డి తో మాత్రమే సాధ్యం అవుతుంది అని అన్నారు. పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. నన్ను ఆశీర్వదించి గెలిపించండి, గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ఈనెల 13 న జరిగే ఎన్నికల్లో మీరంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటు - కలెక్టర్



అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లాలో నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి ఈ దిశగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అవకాశం. వివిధ వర్గాలకు ప్రత్యేక తేదీలను జిల్లా కలెక్టర్ ప్రకటించారు. దరఖాస్తు చేసుకోక పోయినప్పటికీ విధుల కేటాంఖంపు ప్రొసీడింగ్ ఆర్డర్స్, గుర్తింపు కార్డు చూడటం ద్వారా ఓటు వేసేలా అంగన్వాడీలకు అవకాశం కల్పించారు.

## వైకాపా అభ్యర్థులకు మద్దతుగా ముస్లింల ఎన్నికల ప్రచారం



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుకి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి మద్దతుగా , వారి విజయాన్ని ఆకాంక్షిస్తూ మార్కాపురం పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ పెద్దలు ఆధ్వర్యంలో మినా మరియూ అర్ఫత్ మసీద్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం పాల్గొన్నారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ అలీ బేగ్,డాక్టర్ మక్బూల్ భాషా ,వార్డెన్ నజీర్, గౌస్ మోదిన్, వార్డు కౌన్సిలర్ షెక్షావలి,మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజీనామా చేసిన వాలంటీర్లు అందరూ పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)